# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక





## ఎస్ఐఆర్ స్పీడప్ చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

3


సంపుటి : 01 | సంచిక : 214 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | మంగళవారం, 07 జులై 2026 | పేజీలు :4




# రెవెన్యూ శాఖలో లంచావతారం!

## రూ.70 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన చేర్యాల తహసీల్దార్

**చేర్యాల, మన చౌరాస్తా :** సిద్దిపేట జిల్లా చేర్యాల మండల తహసీల్దార్ దిలీప్ నాయక్ రూ.70 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. భూమి సంబంధిత పనుల కోసం వచ్చిన ఒక వ్యక్తి నుంచి తహసీల్దార్ రూ.70 చేయగా.. సదరు బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో వారు వల వేసి తహసీల్దార్ లంచం స్వీకరిస్తున్న సమయంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అధికారులు నగదు స్వాధీనం చేసుకుని, సంబంధిత కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.



జనగామ కలెక్టరేట్ వరండాలో నిద్రిస్తున్న చిన్నారి

# పసివాణి..!

## తల్లిదండ్రులు క్యూలో పిల్లులు వరండాల్లో..

జనగామ కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణికి విశేష ఆధారణ లభిస్తోంది. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజావాణి దరఖాస్తులపై స్పదిస్తున్న తీరుపై జనం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రతీ వారం జనం పెరుగుతూనే ఉన్నారు. అయితే ప్రజావాణికి వచ్చే బాధితులు వారివారి పరిస్థితుల నేపథ్యంలో తమ పిల్లలను కూడా వెంట తీసుకొస్తున్నారు. అలా వచ్చిన తల్లిదండ్రులు కలెక్టర్ ను కలిసేందుకు క్యూలో ఉంటుండడంతో పిల్లలను వారి బంధువులు ఎవరో ఒకరు చూసుకుంటున్నారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో చాలా మంది పిల్లలు ఇలా కనిపించారు. ప్రజావాణిలో పెద్దల సమస్యలు వింటున్నారు.. సరే.. మరి ఏ కల్మషం లేని ఈ 'పసి'వాణి వినేదెవరు..!

*- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి*









# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధన్యం

- క్షేత్ర స్థాయిలో విచారణ త్వరగా చేయాలి
- ప్రజావాణి వినతులు పెండింగ్‌లో ఉండొద్దు
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి తమ సమస్య ల పైన వినతులను సమర్పించే ప్రజలకు నమ్మకం కలిగేల.. వారి సమస్యలను త్వరితగతిన పరిష్కారించేందుకు జిల్లా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజల నుంచి కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులను తీసుకుని.. వారి సమస్యలను అడిగి తెలుసుకుని.. పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రజల వినతులను పెండింగ్‌లో లేకుండా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, పారదర్శకంగా ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా.. వారి అర్జీలను త్వరగా పరిష్కరించాలని, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు సూచించారు. ఈనాటి గ్రీవెన్స్ కి 396 వినతులు రాగా.. అందులో కొన్నింటి వివరాలు..

జనగామ మండలం వెంకీర్యాల గ్రామానికి చెందిన రామగుండం పద్మ అనే మహిళ ఇందిరమ్మ ఇళ్ళు కోసం దరఖాస్తు సమర్పించింది.

దేవరుప్పుల మండలం నిర్మల గ్రామానికి చెందిన అంగల మనోహర్ రెడ్డి అనే వ్యక్తి తనకు చెందిన భూమి.. పూర్తిగా పాస్ బుక్ లో నమోదు కాలేదని.. సర్వే ప్రక్రియ పూర్తి అయిన భూమికి సంబంధించిన వివరాలను పాస్ బుక్ లో నమోదు చేయాలనీ కోరారు.

జనగామ మండలం ఇప్పగూడెం కి చెందిన శ్రీకాంత్ తను పేదవాడిని అలాగే అందుడని పేర్కొంటూ... అంత్యోదయ కార్డు కావాలని కోరారు.

బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన లక్ష్మయ్య తనకు చెందిన భూమిని వారసత్వ పట్టా ప్రకారం తన పేరు మీదకు మార్చాలని వినతి సమర్పించాడు. ఈ ప్రజావాణిలో డీఆర్డీఓ భాస్కర్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాత్రు నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# నెల్లుట్ల రవీందర్ రావుకు 'ఎస్వీఆర్' పురస్కారం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లాకు చెందిన నెల్లుట్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నెల్లుట్ల రవీందర్ రావుకు మహానటుడు, నటసార్వభౌమ ఎస్.వి. రంగారావు (ఎస్వీఆర్) జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడలో ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి పురస్కారాన్ని సోమవారం అందజేశారు. కాకినాడలోని ప్రముఖ సాంస్కృతిక సంస్థ "శ్రీ ఎస్.వి. కళాస్రవంతి" ఆధ్వర్యంలో, అక్కడి దంటు కళా క్షేత్రంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. సమాజ శ్రేయస్సు కోసం, కళల పునరుజ్జీవనం కోసం రవీందర్ రావు అందిస్తున్న విశిష్ట సేవలను ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం ఎమ్మెల్సీ రాజశేఖర్ సభలో పాల్గొని కొనియాడారు. కళాస్రవంతి చైర్మన్ ఎం.వెంకటేశ్వరరావు, పి.చంటిరెడ్డి, పి.వెంకన్నబాబు, పి.రవి, రామకృష్ణ, రవికుమార్, సూర్యనారాయణ, సత్యనారాయణ రవీందర్ రావును నిలువెత్తు పూలమాలతో ఘనంగా సన్మానించి పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డు ప్రదానోత్సవంలో నెల్లుట్ల ఫౌండేషన్‌కు చెందిన 15 మంది ముఖ్య సభ్యులు డాక్టర్ వేముల సదానందం, రాగుల వెంకటేశ్వర్లు, రాసాల బాలరాజు, ఏనుగుతల సోమేశ్వర్, చల్ల రాజా నర్సింహా రెడ్డి,పన్నీరు రాజు దోర్నాల మనోహర స్వామి, నామాల సిద్దులు, వంగ వెంకటేశ్వర్లు, ఎస్.ఆర్. శ్రీనివాస్, జి. నరేందర్, మన్నే యాదవరెడ్డి, కె. రాజశేఖర్, బత్తిని అశోక్, పాలమాకుల జితేందర్ ప్రతినిధుల బృందం పాల్గొంది. నెల్లుట్ల రవీందర్ రావుకు ఎస్వీ రంగారావు రాష్ట్రస్థాయి పురస్కారం దక్కడం పట్ల జనగామ జిల్లాకు చెందిన కవులు, కళాకారులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.






# వంద శాతం సబ్సిడీపై పత్తి విత్తనాలు

**జనగామ రూరల్, మన చౌరాస్తా :** మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ (MCP) 2026-27 కార్యక్రమంలో భాగంగా కపాస్ కాంతి పథకం కింద 100 శాతం సబ్సిడీపై అర్హులైన రైతులకు పత్తి విత్తనాలను పంపిణీ చేశారు. జనగామ మండలంలోని చిటకోడూరు రైతు వేదికలో జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ కూకట్ల యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారి (AEO) జి.అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడారు. రైతులకు పంపిణీ చేసిన పత్తి విత్తనాలను సూచించిన విత్తే కాలంలోనే విత్తాలని, అలాగే శాస్త్రీయ పద్ధతుల్లో పంట యాజమాన్యాన్ని పాటించడం ద్వారా అధిక దిగుబడులు, మెరుగైన నాణ్యత కలిగిన పత్తి ఉత్పత్తి సాధించవచ్చని అన్నారు.



# సంఘం అభివృద్ధికి ఉపాధ్యాయుల చేయూత

**వరంగల్, మన చౌరాస్తా :** శ్రీరాములపేట సగర సంఘం అభివృద్ధికి ముగ్గురు ప్రభుత్వ ఉపాధ్యాయుల చేయూతనందించారు. గ్రామానికి చెందిన సగర (ఉప్పర) కులస్తులు ఇటీవల గ్రామంలో కమ్యునిటీ హాల్ నిర్మించుకునేందుకు కొంత భూమిని కొనుగోలు చేశారు. ఆ స్థలం కొనుగోలు కోసం, సగరుల అభివృద్ధికి తమ వంతు సహాయంగా గ్రామానికి చెందిన విద్యావంతులు, ఉపాధ్యాయులైన సగర కులానికి చెందిన దేవునూరి కుమారస్వామి సగర, దేవునూరి రఘు సగర, కుర్మిండ్ల సారయ్య సగర ముగ్గురు కలిసి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందుబాటులో ఉన్న సగర కమిటీ, బంధువులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సగర సంఘం కమిటీ సభ్యులు దేవునూరి రాజేందర్ సగర, కుర్మిండ్ల మల్లయ్య సగర మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తమ కోరికను మన్నించి సంఘం అభివృద్ధికి వారి సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దేవునూరి కుమారస్వామి సగర, దేవునూరి రఘు సగర, కుర్మిండ్ల సగరను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాసు, మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్, కుర్మిండ్ల తిరుపతయ్య సగర, సాంబయ్య, జనార్ధన్, ప్రభాకర్, శ్రీనివాస్, అశోక్, రాజుకుమార్ తదితర సగర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి టీజీటీఏ సాయం

**జనగామ, మన చౌరాస్తా :** అనారోగ్య కారణాలతో కొద్ది రోజు కింద చనిపోయిన గ్రామ పాలన అధికారి దీపక్ కుటుంబానికి తెలంగాణ తహసీల్దార్ల సంఘం (TGTA) అండగా నిలిచింది. ఆ సంఘం రాష్ట్ర నాయకులు ఇక్బాల్, కె.విక్రమ్ కుమార్, వరంగల్ జిల్లా గ్రామ పాలనా అధికారుల సంఘం అధ్యక్షుడు చాగంటి వేణు సమన్వయంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో మానవతా హృదయం కలిగిన రెవెన్యూ ఉద్యోగులు సమకూర్చిన నగదు రూ.40 వేలను సోమవారం గ్రామ పాలనా అధికారుల సంఘం జనగామ అధ్యక్షులు జగ్గం కృష్ణ ఆధ్వర్యంలో దీపక్ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో జనగామ ఆర్ఐ అన్వేష్, జీపీవోల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోటం కమలాకర్, విశ్రాంత నాయబ్ తహశీల్దారు సూదుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.





# ఎస్ఐఆర్‌ను స్పీడప్ చేయాలి

- **రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**
- **రేపటిలోగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 100 శాతం పూర్తి చేయాలి**

**జనగామ, మన చౌరాస్తా :** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ (ఐ.డీ.ఓ.సీ) నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ దాదాపు పూర్తయిందని, రాష్ట్రవ్యాప్తంగా రేపటిలోగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.ఇళ్లకు వెళ్లిన సమయంలో తాళం వేసి ఉంటే వాటిని 'అబ్సెంట్'గా నమోదు చేయాలని, అవసరమైతే తర్వాత మరోసారి సందర్శించి ఫారాలను అందజేయాలని సూచించారు. పంపిణీ చేసిన ప్రతి ఎన్యుమరేషన్ ఫారాన్ని బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు) తిరిగి సేకరించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా డిజిటలైజేషన్ ప్రక్రియను రాష్ట్రవ్యాప్తంగా వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. తప్పుడు సమాచారం అందిస్తే RP Act section 31 ప్రకారం చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాన్ని ఎలా పూరించాలో వివరించడంలో ఇబ్బంది పడుతున్న బీఎల్వోలకు సూపర్‌వైజర్లు సహకరించాలని, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్వోలు) సూపర్‌వైజర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైన చోట అనుభవం ఉన్న వాలంటీర్లను నియమించి బీఎల్వోలకు సహకారం అందించాలని తెలిపారు. ప్రతి ఓటరికి ఒక ఎన్యుమరేషన్ ఫారాన్ని అందజేసి, పూరించిన ఫారాన్ని మాత్రమే తిరిగి తీసుకోవాలని, రెండు ఫారాలను ఒకేసారి తిరిగి తీసుకుంటున్నారనే వార్తలు వస్తున్నాయని, అలాంటి విధానం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుసరించరాదని స్పష్టం చేశారు. పూరించిన ఎన్యుమరేషన్ ఫారాలపై తప్పని సరిగా ఓటర్ల సంతకాలు ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్వోలు మాత్రమే పంపిణీ చేయాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులు లేదా బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) ఫారాలను పంపిణీ చేయరాదని స్పష్టం చేశారు. అయితే ఓటర్ల చిరునామాలను గుర్తించడంలో మాత్రమే బీఎల్ఏలు బీఎల్వోలకు సహకరించవచ్చని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ఎస్ఐఆర్ పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశించిన గడువుల్లో పూర్తి చేయాలని, అదే సమయంలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) ప్రక్రియను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 97 శాతం పూర్తాయ్యిందన్నారు . జిల్లాలో ఇప్పటివరకు 11.38 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందన్నారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఫారాల పంపిణీ పూర్తవుతున్న నేపథ్యంలో డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేసి.. ఎన్యూమరేషన్ ఫారామ్ ల నింపే ప్రక్రియ ను వేగవంతం గా పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ బెన్ షాలోం, ఆర్డీ ఓ గోపీరామ్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ శ్రీధర్ పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పుపై హర్షం

**నల్లగొండ, మన చౌరాస్తా :** ఉద్యోగుల సర్వీస్ రూల్స్ అమలు విషయంలో.. హైకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్టు ఆల్ ఇండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తెలంగాణ అధ్యక్షులు మాచన రఘునందన్ తెలిపారు. సోమవారం ఆయన నల్గొండలో మాట్లాడుతూ.. ఉద్యోగుల పట్ల కొందరు అధికారులు ఏక పక్షం గా వ్యవహరించడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం అని ఉన్నత ధర్మాసనం స్పష్టం చేయడం ఎంతో మంది ఉద్యోగులకు విషయం పట్ల అవగాహన వచ్చేలా చేసిందన్నారు. కొందరు ఉన్నతాధికారులు ఉద్యోగుల పట్ల తమ ఇష్టారీతిన నిర్ణయాలు తీ



సుకోవడం వల్ల ఉద్యోగుల సర్వీస్ లో రిమార్క్ వచ్చే అవకాశం ఉండటమే గాక..వారు పని చేసే ఆయా కార్యాలయాలలో తోటి సిబ్బంది తో పాటు ఇతర అధికారులు చులకన భావం తో.. వ్యవహరించే అవకాశం ఉందని రఘునందన్ వివరించారు. ఓ ఉద్యోగి పై చర్య తీసుకునే ముందు..మెమో ,ఆ తర్వాత షో కాజ్ నోటీసు ఇచ్చే నియమ నిబంధన ఉందన్నారు. ఈ సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా..ఉన్నతాధికారులు తమ ఈగో కు ఉద్యోగులను బలి చేయడం సముచితం కాదని రఘునందన్ అభిప్రాయపడ్డారు. తనకు అన్యాయం జరిగింది అని ఉద్యోగులు కోర్టు ను ఆశ్రయించేలా.. ప్రభుత్వాన్ని ప్రశ్నించేలా అవకాశం కల్పిస్తున్నది కొందరు ఉన్నతాధికారుల మితిమీరిన ఈగో నే అని రఘునందన్ అవేదన వ్యక్తం చేశారు.అంతా మా ఇష్టం.మేం చేసేదే కరెక్ట్ అన్న చందాన ఆలోచించడం..ఆ మేరకు వ్యవహరించడం అటు అధికారులు,ఇటు ఉన్నతాధికారులు తమ విచక్షణ తో.. ఒక్క మారు ఆలోచించుకోవాలని రఘునందన్ విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు కోర్టును ఆశ్రయించి న్యాయం కోసం ప్రార్ధన చేసే పరిస్థితి రాకూడదని. రఘునందన్ ఆశా భావం వ్యక్తం చేశారు.



# కలెక్టర్‌కు బీడీ కార్మికుల వినతి


**జనగామ, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన 100 మంది బీడీ కార్మికులు ఈరోజు గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. 1993లో కొన్నె పరిధిలో గల చొప్పరి ఆగమ్మవారి కుమారులైన చొప్పరి రామయ్య చొప్పరి నరసయ్య వద్ద నాలుగు ఎకరాల భూమిని బీడీ కార్మికులు ఇంటి నిర్మాణం కొరకు కొనుగోలు చేయడం జరిగింది. కానీ అక్కడ భూమిలో వాటర్ లేకపోవడంతో నిర్మాణాలు ఆగిపోయాయి తరువాత ఆ నాలుగు ఎకరాల నుండి ఎకరం 15 గంటల కెనాల్ పోవడం జరిగింది. ఆ డబ్బులు కూడా బీడీ కార్మికులకు 5,50,000 వేశారు. కెనాల్ పోయిన తర్వాత మళ్లీ ఒకసారి కార్మికులంతా కలిసి ఎవరి ప్లాటు వాళ్లు చేసుకోవడం జరిగింది. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోవడంతో చొప్పరి నరసయ్య వారసులు ఈ భూమి మాది అని బీడీ కార్మికులపై కోర్టులో కేసులు వేశారని వివరించారు. కోర్టుల చుట్టూ తిరగలేని పరిస్థితిలో ఉన్న బీడీ కార్మికులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

# నెల్లుట్లలో పోలీస్ కళా జాత



**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** నెల్లుట్ల గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం సాయంత్రం 7:00 గంటలకు పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో పెరిగిపోతున్న మూఢనమ్మకాల నిర్మూలన, గంజాయి, డ్రగ్స్ మహమ్మారి నిర్మూలన మరియు రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా ఈ సదస్సు జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కళా బృందం సభ్యులు తమ ఆటపాటలు, ప్రదర్శనల ద్వారా డ్రగ్స్ వల్ల యువత జీవితాలు ఎలా నాశనమవుతున్నాయో, అలాగే వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల నష్టాలను ప్రజలకు కళ్ళకు కట్టినట్లు వివరించారు. మూఢనమ్మకాలను నమ్మి మోసపోవద్దని గ్రామస్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ బండి శ్రావణ్ కుమార్, నేల్లుట్ల సర్పంచ్ నర్సింగ రామకృష్ణ, ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, గ్రామ వి.డి.సి చైర్మన్ బత్తిని అశోక్ గౌడ్, వివిధ వార్డుల మెంబర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# రిటైర్డు టీచర్ ఆత్మహత్య

## మృతుడి వద్ద 20 పేజీల సూసైడ్ నోట్..

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పూర్ణిమ కాలనీ లో విశ్రాంత ఉపాధ్యాయుడు పగిడిపల్లి మల్లయ్య 20 పేజీల సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు అందులో పేర్కొన్న అంశాలపై విచారణ చేపట్టారు. ఘటనకు గల కారణాలు, ఇతర వివరాలు దర్యాప్తులో వెల్లడికానున్నాయి.

# wanted

## విలేకరులు కావలెను




మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సప్రదించగలరు.

**manachourasta@gmail.com**

**8555800812** **9676400812**


Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**